


"ఏదేమైనాసరే ... టోపీకోడి టోపీకోడే! ఆ రాచఠీవి చూడు ... ఆ ఠీవీ చూస్తూంటే మనకు వందేళ్ళ పౌరుషం కనిపించడంలేదూ ... అందుకే నాది గట్టి నమ్మకం ... టోపీ కోడే మిగతా కోళ్ళకు టోపీ పెట్టేస్తుంది."

"భక్తిపారవశ్యంలో మునిగితేలే మహాభక్త శిఖామణి మా నామాలకోడి! చెయ్యాల నుకున్నది నిర్భయంగా చేసెయ్యడం మా కోడి స్పెషాలిటీ! అసలు దాని ముక్కులోనే వుంది దాని ధైర్యమంతా! చూస్తూ వుండు...

# సంక్రాంతి పందెం

మిగతా కోళ్ళన్నింటికీ నామాలకోడి పంగనా మాలు పెట్టెయ్యడం గ్యారంటీ"

"పర్లేలే ... చెప్పావు మా గొప్ప ... ఏదో చూడ్డానికి కాస్త గ్రహణపు మొర్రిలా కనిపించినా ఫైటింగ్‌లో మాదొడ్డ గట్టిదీ పచ్చకోడి. ఏదో వీలైనంతవరకూ ఓర్చు పడుతుంది. లిక్కరేగిందో దుమ్ము దులిపేస్తుంది."

"దుమ్ము దులిపేయడమంటే మీ కోడికేం తెల్సోయ్ ... మా ప్రజాకోడి నడుగు చెబ్తుంది. వియ్యానికైనా కయ్యానికైనా మా ఎర్రకోడి సరిజోడీయే ... కయ్యానికి కాలుదువ్వితే కస్సుమంటుంది. చూశావా ... అదిగో ... అప్పుడే దాని కళ్ళు ఎర్రబడ్డాయ్ ఇంక గెలుపు మాదే ... కావాలంటే పందెం ..."

పందెం ...

పందెం ...

* * *

ఎన్నికల సీజన్ వచ్చేసిందిగదా ... మరి మన ఊరు టిక్కెట్టు ఎవరికి వస్తుందంటారు ... సందేహాలావు రచ్చబండదగ్గర ఓ డౌటు వదిలాడు.

"సందేహం లేదు... మన బుల్లిదొరకే టిక్కెట్టు. ఆయన తాతగారు ప్రజాసేవకులు. ఆయన తండ్రి ప్రజాసేవకులు. ఆయన కూడా ప్రజాసేవలోనే వున్నారు. సందేహం లేదు. ఆయనకే టిక్కెట్టు ..." గాంధీ టోపీ గంభీరంగా అనౌన్స్ చేసింది.

"మన రామనాథంగారు లేరూ–ఆయనకే టిక్కెట్టు. ఆయనెంత భక్తుడనీ ... నిత్యం రామాలయంలో కూర్చుని రాంభజన చేస్తూంటాడు. ప్రసాదం అందరికీ పెడతాడులే ..." నామేశ్వరావు నమ్మకంగా చెప్పాడు.

"అన్న అడుగుజాడల్లో నడుస్తూ అన్నలాగే ప్రజలకోసం పదవి కోరే విక్రమార్కుడే ఈసారి

* * *

"మీరెన్నన్నా చెప్పండి. పోటీలో ఎవరు నిలబడినా భయం లేదు. మన ఊరి ఎం.పి.గా మన బుల్లిదొర ఎన్నిక కావడం తథ్యం" గాంధీ టోపీ మాటల్లో గ్యారెంటీ ధ్వనించింది.

"అదిగో ... అదే వద్దంటాను. మనది హిందూదేశం. మనమంతా భక్తులం. భక్తుడే మన నాయకుడు. రామనాథమే మన ఎం.పీ. దట్సాల్..." అని చెప్పడమే కాకుండా 'రామ నామము ... రామ నామము ... రమ్యమైనది రామనామము' పాటందుకు న్నాడు నామేశ్వరావు.

"కుక్కమూతి పిందెలు ... చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే సన్నాసులు ... ఎవడబ్బా సొమ్మని ఎన్నికైపోదామనుకుంటు న్నారు. ప్రజలంతా మా పక్షమే. సీట్లన్నీ మావే.




టిక్కెట్టుకు సరైన వ్యక్తి. నోడౌట్ ... బ్రదర్ ... ఈసారి మన అభ్యర్థి విక్రమార్కుడే ..." తన అభిప్రాయాన్ని సూటిగానూ, స్పష్టంగానూ వదిలేశాడు రామభక్త హన్మాన్.

ఈసారి మన ఎర్రోడికే టిక్కెట్టు ... ఎందుకంటే – ఆయన ప్రజల కోసం ఎంతో చేశాడు. వీధులూడ్చాడు ... నీళ్ళు జల్లాడు ... ప్రతీ సంక్రాంతికీ ముగ్గులు కూడా పెడతాడు. అదీ ప్రజలకోసమే సుమా ... జనంలో ఆయనకి మంచి పరపతి వుంది. ఈసారి ఎర్రోడే మన అభ్యర్థి. కామ్రేడ్ కోటిలింగం మాట కత్తిలా దూసుకొచ్చింది.

పందెం ...

పందెం ...

ఓట్లన్నీ మావే! విజయం విక్రమార్కుడిదే" హన్మాన్ ఆవేశపడుతూ చెప్పాడు.

"ఇదిగో ... ఇదే చెబ్తున్నా మా ఎర్రోడి గెలుపుకి ఎవరన్నా అడ్డంపడ్డారో చూస్కోండి. ప్రజలంటే ఎవరు? మేమే! మాది ప్రజా పార్టీ ... ఎర్రోడే మన నాయకుడు" జబర్దస్తీగా డిక్లేర్ చేశాడు కామ్రేడ్ కోటిలింగం చొక్కా చేతులు పైకి మడుస్తూ.

"బుల్లి దొరే ..."

"రామనాథమే ..."

"విక్రమార్కుడే ..."

"ఎర్రోడే ..."



# బాలజ్యోతి - శ్రీ కృష్ణ ఆడియో (ప్రై) లిమిటెడ్
# రాష్ట్రస్థాయి డ్రాయింగ్‌పోటీలు

బాలజ్యోతి రాష్ట్రస్థాయి డ్రాయింగు పోటీలలో భాగంగా గత సంవత్సరం నవంబరు 14న విజయవాడ, డిసెంబర 3న విశాఖపట్టణం, డిసెంబరు 17న తిరుపతిలలో పోటీలతోపాటు బహుమతి ప్రదానం కూడా ఘనంగా జరిగింది. ఇంక మిగిలినది తెలంగాణా జిల్లాలకు పోటీ. దానిలో విజేతలకు విజయవాడ, విశాఖ, తిరుపతిలలో విజేతలతోపాటు రాష్ట్రస్థాయి ఫైనల్స్ పోటీ. ఈ రెండూ హైదరాబాద్‌లో ఒకే రోజు జరుగుతాయి. వీటి వివరాలు ఇవి:

తేదీ: 21-1-96 ఆదివారం సమయం, మధ్యాహ్నం 12-30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా.

స్థలం: అమీర్‌పేటలోని కొత్త గోల్డ్‌స్పాట్ కంపెనీ దగ్గరగల మాగంటి రవీంద్రనాథ్ చౌదరి ఆడిటోరియం లేదా కమ్మ సంఘం భవనం.

వివరాలకు సంప్రదించవలసిన చిరునామా: బ్రాంచి మేనేజరు, ఆంధ్రజ్యోతి, రోడ్ నెం: 3, బంజారా హిల్స్, హైదరాబాద్-500 034.
ఫోనులు: 394303, 394304, 394305, 394306.



## బహుమతుల వివరాలు

ఫైనల్ పోటీలో గెలుపొందిన వారికి రూ. 22,000/-ల విలువైన బి.పి.ఎల్. ఆడియో సిస్టమ్స్ బహుమతులుగా ప్రదానం జరుగుతుంది.

| ప్రథమ | ద్వితీయ | తృతీయ |
|---|---|---|
| I కేటగిరీ: 1 నుండి 4 తరగతులు | | |
| 2000 | 1500 | 1000 |
| II కేటగిరీ: 5 నుండి 7 తరగతులు | | |
| 3000 | 2000 | 1500 |
| III కేటగిరీ: 8 నుండి 10 తరగతులు | | |
| 6000 | 3000 | 2000 |

తెలంగాణా జిల్లాల పోటీ విజేతలకు రూ. 3,000/-లు బహుమతులు కలవు.

బాలజ్యోతి చందా ప్రత్యేక రాయితీ: 6 నెలలకు రూ. 30/-లు 12 నెలలకు రూ. 60/- (విడిప్రతి వెల: రూ. 6/-)
బాలజ్యోతి చందా ప్రత్యేక రాయితీ ఫారాలు పై చిరునామా వద్దగాని పోటీల స్థలం వద్దగాని పొందవచ్చు.

పందెం ... పందెం ...

* * *

"మనలో మనకి ఇంత వాదనలనవసరం. ఫైనల్‌గా చెప్పాలంటే - ఢిల్లీ పీఠంపై అధికారం చేపట్టేది కేవలం గాంధేయవాదులు మాత్రమే!" గాంధీ టోపీ తన పాతపాటే మళ్ళీ పాడింది ...

"మాకే నామాలు పెట్టేద్దామనా ...? సమస్యే లేదు. అధికారం మాదే ... రాబోయే కాలమంతా రామరాజ్యమే" నామేశ్వర్రావు వోటంపట మళ్ళీ అదేమాట!

"డొక్కచించేస్తాం ... డోలు కట్టేస్తాం ... అధికారం హస్తగతం చేసుకుంటాం ... ఢిల్లీ పీఠంపై మేమే పెటిలైపోతాం ... " హన్మాన్ అందుకున్నాడు.

"మనమంతా భాయీ భాయీ ... అందరికీ సమాన హక్కులుండాలి. అధికారం మాదైతే ఒకే ...! కాకుంటే దాన్ని మనందరం పంచుకుందాం ... ఏమంటారు కామ్రేడ్స్"




కోటిలింగం కన్విన్స్ చెయ్యబోయాడు. అతని ప్రయత్నం ఫలించలేదు. ఫలితం

పందెం ...

పందెం ...

* * *

"ఆలి లేదు, చూలి లేదు, కొడుకుపేరు సోమలింగమట ... అలా వుంది మీ వరస! టిక్కెట్టు ఎవరికి వస్తుందో, ఎం.పీ. ఎవరవుతారో, అధికారం ఎవరిదో ... ఇదంతా మనకెందుగ్గానీ, అసలు ఎన్నికలెప్పుడు జరుగుతాయో ఖచ్చితంగా చెప్పినవాళ్ళకి ఓ పెద్ద బహుమానం ..." సహనం చచ్చిపోయిన సందేహాలరావు జేబులో వున్న పర్సును విసురుగా బయట పెట్టాడు.

పందెపు వీరుళ్ళ మొహాలన్నీ వెలవెలబోయాయి.

— మల్లాది కామేశ్వరరావు